



# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక







సంపుటి: 01 సంచిక : 270. ఎడిటర్ : సింగిడి అమృత్ తెలంగాణ సోమవారం.14.07.2025 పేజీలు:4, వెల:రూ.1.00


## బీసీ రిజర్వేషన్లపై బీజేపీకి చిత్తశుద్ధి లేదు

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన 42శాతం బీసీ రిజర్వేషన్లపై బీజేపీకి చిత్తశుద్ధి లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ల అమలుపై ఆర్డినెన్స్ తెచ్చినందుకు హర్షం వ్యక్తం చేస్తూ బీసీ నేతలు శనివారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల అమలుపై కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజరు, ఎంపీలు లక్ష్మణ్, ఆర్ క్రిష్ణయ్య చిత్తశుద్ధి నిరూపించుకోవాలని సూచించారు. "రిజర్వేషన్ల కోసం ఇంకా ఏం చేయాలన్నా సీఎంగా నేను సిద్ధం. అర్ధరాత్రి కూడా మంత్రి వర్గ సమావేశం ఏర్పాటు చేస్తా. రిజర్వేషన్ల విషయంలో నన్ను ప్రశ్నించే నైతిక హక్కు ప్రతిపక్షాలకు లేదు. నెల రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు చేయాలని హైకోర్టు ప్రభుత్వానికి డెడ్‌లైన్ విధించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసమే ఇంత కాలం స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేశాం. యాభై శాతానికి మించి రిజర్వేషన్లు పెంచొద్దని గత కేసీఆర్ ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టం చేసింది. దాన్ని సవరిస్తూ ఆర్డినెన్స్ తెచ్చాం. బీసీల రిజర్వేషన్ల అమలు కోసం నిబద్ధతతో పని చేస్తున్నాం" అని రేవంత్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ దళితులు, వెనకబడిన వర్గాలకు ఎల్లప్పుడూ అండగా ఉందని గుర్తు చేశారు. తెలంగాణ ఆకాంక్ష సోనియా గాంధీతో, కులగణన రాహుల్ గాంధీ పట్టుదలతోనే సాధ్యమైందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఒత్తిడికి లొంగే కేంద్రం 2026లో జరిగే జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించిందని అన్నారు. రిజర్వేషన్లపై ఎవరైనా కోర్టుకు వెళ్తే వారిని



సామాజిక బహిష్కరణ చేస్తామని ప్రకటించాలని సీఎం రేవంత్ ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్, మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి ప్రాజెక్టుల కోసం భూసేకరణను వేగవంతం చేయండి

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణాలను పూర్తి చేసేందుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. దీంతోపాటు నిర్వాసితుల పునరావాస పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. శనివారం హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్లతో నీటిపారుదల అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుని చట్టపరమైన, పాలనాపరమైన అంశాలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. భూసేకరణ, పునరావాస పనుల్లో జాప్యం లేకుండా వెంటనే పూర్తి చేయాలని సూచించారు. జిల్లాల వారీగా ప్రాజెక్టుల పురోగతిలో ఎదురౌతున్న ఆటంకాలను అధిగమించేందుకు అధికార యంత్రాంగం పని చేయాలన్నారు. భూసేకరణలో జరుగుతున్న జాప్యంతో సర్కారుపై వ్యయభారం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. భూములు కోల్పోతున్న రైతులతో అధికారులు సానుకూలంగా చర్చలు జరపాలన్నారు. నష్టపరిహారం, పునరావాసం వంటి అంశాలపై బాధితులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ విషయంలో ఆలస్యం చేస్తే ప్రభుత్వం ప్రజావ్యతిరేకతతోపాటు న్యాయపరమైన చిక్కులను ఎదుర్కొవాల్సి వస్తోందని అధికారులను హెచ్చరించారు. ప్రాజెక్టుల నిర్మాణాలపై ఆయా ఏజెన్సీలతో నిరంతరం సంప్రదింపులు జరపాలన్నారు. అదే సమయంలో పాలనాపరమైన అంశాలలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా చూడాలని చెప్పారు. పాలమూరు-రంగారెడ్డి,



సీతారామ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. టన్నెల్ నిర్మాణాల్లో అవసరమైన ఆధునిక సాంకేతికతను వినియోగించేందుకు భారత సైన్యంలో పని చేసిన ప్రముఖ ఇంజినీరింగ్ నిపుణులైన హార్పల్ సింగ్, కల్నల్ పరిక్షిత్ మెహ్రాల సేవలను ఉపయోగించుకోబోతున్నట్టు తెలిపారు. ఆ ఇద్దరు అత్యంత క్లిష్టమైన రోహ్తాంగ్, జోజిలా టన్నెల్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. రాజేంద్రనగర్‌లోని వాటర్ అండ్ ల్యాండ్ మేనేజ్‌మెంట్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌ను మరింత బలోపేతం చేసేందుకు తగిన ప్రణాళికలను రూపొందించాలని మంత్రి సూచించారు.

## అసమానతల్లేని సమాజమే అంబేద్కర్ లక్ష్యం

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: అసమానతలు లేని సమాజమే లక్ష్యంగా డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చివరి వరకు పోరాడారని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్.గవాయ్ అన్నారు. శనివారం ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఠాగూర్ ఆడిటోరియంలో "భారత రాజ్యాంగం. అంబేద్కర్ కంట్రిబ్యూషన్" అనే అంశంపై ఆయన కీలకోపన్యాసం చేశారు. రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు నుంచి దాని అమలు వరకు సుదీర్ఘంగా సాగిన ప్రక్రియలో అంబేద్కర్ క్రియాశీల పాత్ర పోషించారని గుర్తు చేశారు. రాజ్యాంగ రక్షణ కవచంలా ఆర్టికల్ 32 పౌరహక్కులకు భంగం కలగకుండా కాపాడుతోం దన్నారు. పరిష్కార మార్గాలు లేని హక్కులున్నా ఉపయోగం లేదని అంబేద్కర్ చెప్పేవారని గుర్తు చేశారు. పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లితే నేరుగా సుప్రీంకోర్టును ఆశ్రయించే వెసులుబాటును రాజ్యాంగం కల్పించిందని జస్టిస్ గవాయ్ వివరించారు. అమెరికాలో ద్వంద్వ పౌరసత్వం అమల్లో ఉన్నప్పటికీ. ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంతో పాటు సమాఖ్య పౌరసత్వం ఉందని అన్నారు. అందుకు భిన్నంగా రాష్ట్రాలన్నింటినీ ఏకతాటిపైకి తెచ్చేలా బలమైన ప్రజాస్వామ్య దేశంగా పటిష్టపరిచేలా.. ఒకే దేశం ఒకే రాజ్యాంగాన్ని అంబేద్కర్ అమల్లోకి తీసుకురావటం గర్వించదగ్గ విషయమని అన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నర్సింహ మాట్లాడుతూ అంబేద్కర్‌కు, హైదరాబాద్‌కు విడదీయలేని అనుబంధం ఉందని చెప్పారు. హైదరాబాద్ స్టేట్ చీఫ్ జస్టిస్ పదవి చేపట్టాల్సిందిగా నాటి నిజాం అభ్యర్థనను అంబేద్కర్ తిరస్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. హైదరాబా ద్‌లో జరిగిన అనేక




సామాజిక ఉద్యమాలకు మద్దతు ప్రకటించారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్, అడ్వకేట్ జనరల్ ఎ. సుదర్శన్ రెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి, ఓఎస్డీ జితెందర్‌కుమార్ నాయక్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టుల న్యాయమూర్తులు, న్యాయవాదులు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధి కారులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విదేశీ డిగ్రీల మోజు వద్దు

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: విదేశీ డిగ్రీల కోసం కుటుంబాలను అప్పులపాలు చేయొద్దని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. భారతదేశం నాణ్యమైన న్యాయ విద్యను అందిస్తుందనీ, విదేశీ డిగ్రీలు ప్రతిభను పెంచుతాయనేది కేవలం అపోహ మాత్రమే అని స్పష్టంచేశారు. ఎవరి ప్రతిభను వారు తమ పనిద్వారా నిరూపించుకోవాలనీ, న్యాయవాద వృత్తిలో ప్రజాసేవ, అంకితభావం ముఖ్యమని దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం భారతదేశం అనేక న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొంటున్నదనీ, న్యాయపరిధి విస్తృతమవుతోందని వివరించారు. న్యాయవాదులు, న్యాయసేవలో ఉన్నవారు అందరి మాటలను జాగ్రత్తగా వినడం చాలా ముఖ్యమని చెప్పారు. న్యాయవ్యవస్థలో కృత్రిమ మేధస్సు (ఏఐ)ని ఉపయోగించాల్సిన అవసరం ఉందనీ, దానివల్ల తీర్పులు మరింత వేగంగా ఇవ్వగలుగుతామని తెలిపారు. శనివారం హైదరాబాద్ శామీర్‌పేటలో జరిగిన నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం 22వ స్నాతకోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, నల్సార్ యూనివర్సిటీ ఛాన్సలర్ జస్టిస్ సుజరు పాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీఎస్ నరసింహ తదితరులు




పాల్గొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ గవాయ్ న్యాయవిద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు. యువ న్యాయవాదులు సామాజిక న్యాయం, వర్ణ వివక్షలపై దష్టి సారించాలని చెప్పారు. అదే సమయంలో చట్టాలు, న్యాయవ్యవస్థ సామర్థ్యాన్ని ప్రజలకు అర్థమయ్యేభాషలో చెప్పాలని సూచించారు. కొన్ని సందర్భాల్లో న్యాయవాద వృత్తి వ్యక్తివాదాన్ని, ఒంటరి స్వభావాన్ని పెంచే ప్రమాదముందని హెచ్చరించారు.

## కోట శ్రీనివాసరావుకు సినీ, రాజకీయ ప్రముఖుల ఘన నివాళి




హైదరాబాద్: అమృత్ తెలంగాణ: టాలీవుడ్ సీనియర్ నటుడు కోట శ్రీనివాసరావు (83) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యం, వృద్ధాప్య సమస్యలతో బాధ పడుతున్న కోట ఈ తెల్లవారుజామున 4 గంటలకు తుదిశ్వాస విడిచారు. కోట శ్రీనివాసరావు మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులుతో పాటు రాజకీయ నాయకులు తమ సంతాపాన్ని తెలిజేశారు. ఇదిలా ఉంటే కోట మరణవార్తను విన్న ప్రముఖులు తమ షుటింగులను రద్దు చేసుకొని హుటాహుటిన హైదరాబాద్ పయనమవుతున్నారు. ఫిల్మ్ నగర్‌లో ఉన్న నివాసంలో కోట భౌతికకాయం ఉండగా.. సినీ ప్రముఖులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని నటుడు కోట శ్రీనివాస రావుకు నివాళులు అర్పిస్తున్నారు.

చిరంజీవి : "లెజెండరీ యాక్టర్, బహుముఖ ప్రజ్ఞాశాలి కోట శ్రీనివాసరావు ఇక లేరనే వార్త ఎంతో కలచివేసింది. 'ప్రాణం ఖరీదు' తో ఆయన నేనూ ఒకేసారి సినిమా కెరీర్ ప్రారంభించాం. ఆ తర్వాత వందల కొద్దీ సినిమాల్లో ఎన్నెన్నో విభిన్నమైన పాత్రల్లో నటించి, ప్రతి పాత్రని తన విలక్షణ, ప్రత్యేక శైలితో అలరించి తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోయారు. కామెడీ, విలన్, సపోర్టింగ్ క్యారక్టర్ ఇలా ఏ పాత్ర అయినా తను మాత్రమే చేయగలడన్న గొప్పగా నటించారు. ఇటీవల ఆయన కుటుంబంలో జరిగిన వ్యక్తిగత విషాదం ఆయన్ని మరింత మానసికంగా కుంగదీసింది. కోట శ్రీనివాసరావులాంటి నటుడు లేని లోటు చిత్ర పరిశ్రమకి, సినీ ప్రేమికులకి ఎన్నటికీ తీరనిది. ఆయన ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా"అని అన్నారు.

నందమూరి బాలకృష్ణ : ప్రముఖ సినీ నటులు, పద్మశ్రీ కోట శ్రీనివాసరావు గారి మృతి పట్ల సంతాపం తెలియజేస్తున్నాను. నాలుగు దశాబ్దాల సినీ ప్రయాణంలో ఎన్నో విలక్షణ పాత్రలు పోషించిన కోట శ్రీనివాసరావు గారు తెలుగు ప్రేక్షకుల గుండెల్లో తనకంటూ ప్రత్యేకస్థానం సంపాదించుకున్నారు. తన విలక్షణ నటనతో ఎన్నో పాత్రలకు జీవం పోశారు. ఆయన మరణం తెలుగు సినీ రంగానికి తీరనిలోటు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. కోట శ్రీనివాసరావు గారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

పవన్‌కల్యాణ్ : "తెలుగు చిత్ర పరిశ్రమలో విలక్షణమైన నటనకు చిరునామాగా నిలిచిన కోట శ్రీనివాసరావు తుది శ్వాస విడిచారని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. తెలుగు తెరపై ప్రతినాయకుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా విభిన్నమైన పాత్రలు పోషించారు. తెలుగు భాష%ో% యాసలపై ఆయనకు మంచి పట్టు ఉంది. ఓ పిసినారిగా, ఓ క్రూరమైన విలన్‌గా, ఓ మధ్య తరగతి తండ్రిగా, ఓ అల్లరి తాతయ్యగా.. ప్రతి పాత్రలో ఒదిగిపోయారు. నా మొదటి చిత్రం 'అక్కడ అమ్మాయి ఇక్క అబ్బాయి'లో ఆయన ముఖ్యమైన పాత్రలో ప్రేక్షకులను అలరించారు. ఆ తర్వాత పలు సినిమాల్లో కలిసి నటించాం. కోట శ్రీనివాసరావు డైలాగ్ చెప్పే విధానం, హావభావాలు ప్రేక్షకులను కట్టిపడేస్తాయి. ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను" అని అన్నారు.

బాబూ మోహన్ భావోద్వేగం : ప్రముఖ నటుడు కోట అకాల మరణ వార్త విన్న బాబూ మోహన్ భావోద్వేగానికి గురయ్యారు. "కోట శ్రీనివాసరావు మరణం బాధాకరం. నిన్న రాత్రి కూడా కోటతో మాట్లాడాను. కోట మరణ వార్త నన్ను దిగ్భ్రాంతికి గురిచేసింది" అని బాబూమోహన్ ఏడుస్తూ చెప్పుకొచ్చాడు.

బ్రహ్మానందం : కోట మహా నటుడు. రోజుకు 18 గంటలు పని చేసే వాళ్ళం. అరే ఒరే అని పిలుచుకునే వాళ్ళం. కోట లేరంటే నమ్మలేకుండా ఉన్న. నటన ఉన్నత కాలం కోట ఉంటారు

తనికెళ్ళ భరణి : గొప్ప విలక్షణ నటుడుని కోల్పోయాము. కోట వందల వేల అనుభూతులను ఇచ్చాడు. కమిట్మెంట్ విషయంలో కోట కాంప్రమైజ్ అయ్యేవారు కాదు. నాటకాలు వేస్తున్న సమయం నుండి కోట నాకు పరిచయం. ఎంతో అన్యోన్యంగా ఉండేవారు. రాజకీయంగాను సినీ రంగంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకన్నారు. ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించారు. సినీ ఇండస్టీ లో ఆయన పాత్రను ఎవరు రీప్లేస్ చేయలేరు. కోట లేరన్న వార్త నన్ను ఎంతగానో బాధించింది. దేవుడు ఆయన ఆత్మకు శాంతి కలిగించాలి ఆయన కుటుంబానికి మనోధైర్యాన్ని అందించాలి.

రవితేజ : ఆయనను చూస్తూ, ఆయన ప్రతి పాత్ర నుండి ఎంతో నేర్చుకుంటూ పెరిగాను. కోట బాబారు నాకు కుటుంబం లాంటివాడు, ఆయనతో కలిసి పనిచేసిన మధురమైన జ్ఞాపకాలను ఎప్పటికీ ఓ జ్ఞాపకంగా నాతోనే ఉంటాయి. ఓం శాంతి.

ఏపీ సీఎం నారాచంద్రబాబు నాయుడు : వైవిధ్యభరితమైన పాత్రలతో సినీ ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్న ప్రముఖ నటులు కోట శ్రీనివాసరావు గారి మరణం విచారకరం. సుమారు నాలుగు దశాబ్దాల పాటు సినీ, నాటక రంగాలకు ఆయన చేసిన కళా సేవ, ఆయన పోషించిన పాత్రలు చిరస్మరణీయం. విలన్ గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా ఆయన పోషించిన ఎన్నో మధురమైన పాత్రలు తెలుగు ప్రేక్షకుల మదిలో శాశ్వతంగా నిలిచిపోతాయి. ఆయన మృతి తెలుగు సినీ రంగానికి తీరనిలోటు. 1999లో విజయవాడ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి ఆయన ప్రజాసేవ చేశారు. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

వెంకయ్యనాయుడు : ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు మరణం చాలా బాధాకరమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. కోట భౌతికకాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. "ఆయన విలక్షణ నటుడు, మానవతావాది. వందలాది సినిమాల్లో నటించి ప్రేక్షకులను మెప్పించారు. శాసనసభ్యుడిగా ఎన్నికై ప్రజలకు సేవ చేశారు. కుమారుడి అకాల మరణంతో కోట బాగా కుంగిపోయారు. మంచి సంస్కారం కలిగిన నటుడిని కోల్పోయాం. కోట శ్రీనివాసరావు ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నా" అని వెంకయ్యనాయుడు తెలిపారు.

తెలంగాణ సీఎం రేవంత్ సంతాపం : ప్రముఖ సినీనటుడు కోట శ్రీనివాసరావు మృతికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. వైవిధ్యభరితమైన పాత్రలతో సినీ ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్న ఆయన మరణం విచారకరమన్నారు. సుమారు నాలుగు దశాబ్దాల పాటు ఇండస్ట్రీకి ఆయన చేసిన సేవలు, పోషించిన పాత్రలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన మృతి తెలుగు సినీ రంగానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోట శ్రీనివాసరావు కుటుంసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

వైఎస్ జగన్మోహన్ రెడ్డి : ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి 'ఎక్స్' వేదికగా కోట మృతికి సంతాపం తెలిపారు. ఆయన మరణం తెలుగు చిత్ర పరిశ్రమకు తీరని లోటని అన్నారు. కోట మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ప్రముఖ సినీ నటుడు కోట శ్రీనివాసరావు మృతి విచారకరమని ఆయన పేర్కొన్నారు. విలక్షణమైన పాత్రల్లో నటించి మెప్పించిన ఆయనను పద్మశ్రీతో పాటు ఎన్నో అవార్డులు వరించాయని గుర్తు చేశారు. కోట మృతి తెలుగు చిత్ర పరిశ్రమకు తీరని లోటని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ వైఎస్ జగన్ నివాళులర్పించారు.

కేసీఆర్, కేటీఆర్ సంతాపం : కోట శ్రీనివాసరావు మృతి పట్ల బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మాజీ మంత్రి కేటీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. విభిన్న పాత్రలను పోషించి, ప్రేక్షక హృదయాల్లో తన స్థానాన్ని పదిలపరుచుకున్న విలక్షణ వెండితెర నటుడు కోట శ్రీనివాసరావు అని కేసీఆర్ అన్నారు. ఆయన మరణంతో సినీమా రంగం ఒక గొప్ప నటున్ని కోల్పోయిందని కేసీఆర్ విచారం వ్యక్తం చేశారు. కోట శ్రీనివాసరావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కేసీఆర్ ప్రార్థించారు. శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# మంత్రి వివేక్ వెంకటస్వామి కలిసిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి





మంత్రి వివేక్ వెంకటస్వామి కలిసిన శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి విచ్చేసిన రాష్ట్ర బొగ్గు గనులు, కార్మిక ఉపాధి కల్పన, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి మావల బైపాస్ వద్ద శాలువాతో సత్కారించి స్వాగతం పలికిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి.. అనంతరం తలమడుగు మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డా" బిఆర్ అంబెడ్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రివర్యులు వేక్ వెంకటస్వామి కలిసి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ , ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ , బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ , డీసిసిబి చైర్మన్ అడ్డి భోజరెడ్డి ,DSP జీవన్ రెడ్డి ,బోథ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ , ఆదిలాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి , తలమడుగు మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లా మాల సంఘం ప్రతినిధులు తలమడుగు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కును పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే జీ విఠల్ రెడ్డి,



బాధితుడికి సీఎం సాయనిధి చెక్కును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా తానూర్ జూలై 13 అమృత తెలంగాణ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో తానూర్ గ్రామానికి చెందిన పాత్రికేయులు ధర్మోడ్ గంగాధర్ అనే లబ్ధిదారులకి సుమారు 60, వేల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కును అందించడం జరిగింది. చెక్కు మంజూరు చేసి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి మన నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి విఠల్ రెడ్డి,కిలి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో , బామినిమాజీ జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ సాగర్ బాయి రాజన్న, మాజీ జడ్పీటీసీ ఉత్తమ్ బాలేరావు,

మాజీ ఆత్మ చైర్మన్ పోత రెడ్డి మాజీ సర్పంచ్ నందిగావ్ షేక్ అబ్దుల్ ఘని , భైంసా మార్కెట్ కమిటీ డైరెక్టర్ మౌల ఖాన్ ,అబ్దుల్ కరీం మరియు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి



కాంగ్రెస్ కార్యకర్తను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులు

నిర్మల్ జిల్లా తానూరు జులై 13 అమృత్ తెలంగాణ తానూర్ మండలంలోని హిప్నెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త పిరాజి,కి ఆరోగ్యం బాగాలేని విషయం తెలుసుకుని ఆదివారం రోజు వెళ్లి వారిని పరామర్శించడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సాగర్ బాయి, రాజన్న, మాజీ జడ్పీటీసీ ఉత్తం భలేరావు మాజీ ఆత్మ చైర్మన్ పోతరెడ్డి మాజీ సర్పంచ్ నందిగావ్ షేక్ అబ్దుల్ ఘని తది తరులు పాల్గొన్నారు

# అంబకంటి గ్రామంలో కుక్క, ఎలుక కాటుకు ప్రకృతి వైద్యం

## పరిశీలించిన సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రతినిధి డాక్టర్ సాప పండరి,



రోగులు పాటించవలసిన పద్ధతులను వివరిస్తున్న ఆయుర్వేద వైద్యుడు కారేగాం పాపయ్య



కుక్క కాటుకు,ఎలుక కాటుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి,పరిశీలిస్తున్న SJWHRC ప్రతినిధి డాక్టర్ సాప పండరి

నిర్మల్ జిల్లా కుంటాల జూలై 13 అమృత్ తెలంగాణ కుంటాల మండలం లోని అంబకంటి గ్రామంలో ఈ రోజు ""సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సమాచార హక్కు చట్టం తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి"""" ప్రతి ఆదివారం రోజున గ్రామంలో కుక్క కాటుకు,ఎలుక కాటుకు పసరు వైద్యం తో వైద్యం చేసే కారిగాం గంగన్న ను కలిసి వివరాలు తెలుపమని కోరగా, ఇట్టి వైద్యము మా గ్రామంలో వందల సంవత్సరాల నుండి పూర్వీకుల నుండి వస్తుందని, పూర్తిగా ఉచితంగా వైద్యం అందిస్తామని, కుక్క కాటుకు, ఎలుక కాటుకు ప్రత్యేకమైన ఆయుర్వేద వైద్యమును సూర్యోదయానికి ముందు అడవిలోకి వెళ్లి,వేర్వేరు ప్రకృతితో కూడిన వనమూలికలను సేకరించి ఆవు పాలలో ఇచ్చే ఔషధాన్ని కలిపి ఇస్తామని, ఇట్టి మందును ఎడమ చేతితో తీసుకొని తాగాలని, ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అందిస్తామని,ఈ ఔషధాన్ని పశువులకు సైతం వాడవచ్చునని తెలియజేశారు. దీనికి రోగులు గాయం తీవ్రతను బట్టి వారం రోజులు,రెండు వారాలు పసుపు, నూనె,చింతపండు,ఉల్లిగడ్డ వంటి పదార్థములు తినకూడదని తెలియజేశారు. పూర్వికుల నుండి కారిగాం గంగన్న, ముజీగ పాపన్న, తుల భూమన్న,తుల భోజన్న నేటి వరకు కారిగాం పాపయ్య ఇప్పటి వరకు ఉచితంగానే వైద్యం చేస్తామని, నిర్మల్, నిజామాబాద్, బోధన్, కామారెడ్డి, మహారాష్ట్ర వాసులు సైతం వందలలో రోగులు హాజరవుతారని తెలియజేశారు. గ్రామంలో ఎవరైనా మరణించినట్లయితే ఆరోజు అంత్యక్రియలు పూర్తయ్యే వరకు ఔషధము ఇవ్వలేమని,అదే విధంగా వైద్యం చేసేవారు ఆదివారం రోజున, ఏ ఊరుకు వెళ్లిన రాత్రి వరకు అంబకంటి గ్రామ శివారులోకి చేరుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు,పలు గ్రామాలకు సంబంధించిన రోగులు, కుటుంబీకులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పంధన



అమృత్ తెలంగాణ మల్లాపూర్, జూలై 13 మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్లో ఆదివారం మెట్పల్లికి చెందిన సిరి పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ చిలుక చైతన్య 90 మంది పిల్లలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చిలుక చైతన్య మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పులు, ఇతర కాలుష్యాల వల్ల ప్రతి ఒక్కరూ అనారోగ్యం బారిన పడుతున్నారని, ఇలాంటి పరిస్థితిలో ఆరోగ్యం పట్ల నిర్లక్షం చేయవద్దని సూచించారు. ప్రతిఒక్కరూ ఎప్పటికప్పుడు పిల్లలకు వైద్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన డాక్టర్ చిలుక చైతన్యను వివిధ పార్టీల నాయకులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎల్లాల జలపతి రెడ్డి, మాజీ జడ్పీటీసి సంధిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, పద్మశాలి మండల అధ్యక్షుడు అయ్యోరి దశరథం, వీడీసీ చైర్మన్ గంగరాజం, నాయకులు పూంద్ర శ్రీనివాస్ రెడ్డి, ముద్దం శరత్, కోటగిరి ఆనంద్ గౌడ్, లవంగ శివ, సరికెళ్ల మహిపాల్, ముద్దం సత్యం, ఆర్ఎంపీలు నరేందర్, గంగరాజం, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ డా: జి. జానకి షర్మిల ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్

## 54 వాహనాలు సీజ్.. మైనర్ తల్లి తండ్రులను కలిపి 68 మందికి కౌన్సిలింగ్







తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నియంత్రణ చర్యల్లో భాగంగా జిల్లా ఎస్పీ డా: జి. జానకి షర్మిల, ఐపిఎస్ ఆదేశాల మేరకు ఈరోజు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించబడింది. ఈ డ్రైవ్‌లో మొత్తం 54 మైనర్ డ్రైవింగ్ వాహనాలు సీజ్ చేయబడినవి. మైనర్లు మరియు వారి తల్లిదండ్రులు కలిపి మొత్తం 68 మందికి సంబంధిత స్టేషన్ SHO లు స్థానికంగా కౌన్సిలింగ్ నిర్వహించారు. మోటారు వాహనాల చట్టం ప్రకారం మైనర్ల వాహన నిర్వహణకు వాహన యజమాని (తల్లిదండ్రుల)దే బాధ్యత అని SHO లు హెచ్చరించారు. పిల్లలకు వాహనాలు ఇచ్చే ముందు తల్లిదండ్రులు పూర్తి బాధ్యతను తీసుకోవాలని వారు సూచించారు. ఇది వరకు 70 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు కాగా, మైనర్లు వారి తల్లిదండ్రులు కలుపుకొని 107 మందికి కౌన్సిలింగ్ ఇవ్వబడింది. ఈ తనిఖీల్లో ఇన్‌స్పెక్టర్లు, అన్ని స్టేషన్ల SHO లు పాల్గొన్నారు.

# బిసిలను అడుగడుగునా అణగాదొక్కిన పార్టీ బీఆర్ఎస్

## ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్



అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్ రాష్ట్రంలో బీసీలను అడుగడుగునా అనగదొక్కిన పార్టీ బిఆర్ఎస్. ఇచ్చిన మాట ప్రకారం నలభై రెండు శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఆర్డినెన్స్ జారీ చేయాలని నిర్ణయించడం చిత్తశుద్ధికి నిదర్శనమని ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్ ఆదివారం ఆయన మాట్లాడుతూ గొర్రెలు బర్రెలు ఇచ్చి రాజ్యాది కారానికి దూరం చేసిన నాయకుడు కేసీఆర్ అని ఆరోపించారు టిఆర్ఎస్ బిజెపి డీఎన్ఏ లోనే బీసీ దళిత వ్యతిరేక భావజాలం ఉందన్నారు బీసీ సాధికారత కోసం పనిచేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు బీసీ రిజర్వేషన్లు కల్పించడం పై కవిత సంబురాలు చేసునందుకు గోవింద్ నాయక్ ధన్యవాదములు తెలిపారు. బిజెపి నాయకులు సియం దగ్గరకు వచ్చి అభినందనలు తెలిపారన్నారు. బిజెపి అధిష్టానం బిసిలకు అన్యాయం చేస్తు అగ్రకులానికి చెందిన వారికీ అధ్యక్షు పదవి ఇచ్చిందని బీఆర్ఎస్. బిజెపి లో సామాజిక న్యాయం జరగదని చెప్పారు

# ఆత్మీయ సన్మాన కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ



పెద్దవూర :అమృత్ తెలంగాణ: మండల పరిధిలోని బట్టు గూడెం గ్రామంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా వెంకటేష్ మాదిగ పిలుపుమేరకు ఆదివారం ఎస్సీ ఎస్టీ మైనార్టీ మరియు దివ్యాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆత్మీయ సన్మాన కార్యక్రమం పోస్టర్ ను ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈసందర్భంగామాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 16న బుధవారం నాడు ఉదయం 11 గంటలకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హైదరాబాదులోని హోటల్ హబ్సిగూడ లో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.

# డి వి ఎం సి మెంబర్ శశికాంత్ కు సన్మానం
# సాయి లింగి గ్రామంలో మరియు జందాపూర్ గ్రామంలో సన్మానం



సాయి లింగి గ్రామంలో సన్మానిస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఐండ్ల శశికాంత్ మాల సంక్షేమ సంఘం లింగి గ్రామ కమిటీ కార్యవర్గ సభ్యులు మరియు సంఘం పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా శాల్వతో సన్మానం చేయడం జరిగింది పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ కమిటీ అధ్యక్షులు ఐండ్ల నరేష్,బండి ప్రదీప్,ఐండ్ల కర్ణకర్,వెంకటేష్,దయాకర్,అన్వేష్, శ్రీనివాస్ పెద్దలు ఐండ్ల దశరథ్,చిన్న పోచ్చన్న,నడిపి పోచ్చన్న, అశోక్, దత్తు,మరియు మండల అధ్యక్షులు గూకుంటి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు. అదిలాబాద్ గ్రామీణ మండలంలోని జందాపూర్ గ్రామంలో సిద్ధార్థ యూత్ అసోసియేషన్ తరపున శశికాంత్ ఘనంగా సన్మానించడం జరిగింది శశికాంత్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీల సమస్యల పైన తన దృష్టికి వస్తే కచ్చితంగా జిల్లాలోని సహాయం చేయడానికి ముందు ఉంటానని ఆయన తెలిపారు బాధ్యతగా ఉంటానని జాతి కోసం పోరాడుతానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జందాపూర్ గ్రామంలో పెద్దలు యువకులు పాల్గొన్నారు



జందాపూర్ గ్రామంలో సిద్ధార్థ యూత్ అసోసియేషన్ తరపున సన్మానం

# సీఎం, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం..

వేములవాడ రూరల్ : అమృత్ తెలంగాణ: తెలంగాణ రాష్ట్ర బీసీ ప్రజలకు న్యాయం చేయాలన్న సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయానికి ప్రజల్లో విశేష స్పందన వ్యక్తమవుతోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ శనివారం వేములవాడ అర్బన్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. నంది కమాన్ వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం జరిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాత నవీన్ మాట్లాడుతూ .. "బీసీలకు న్యాయం జరిగేలా సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం శాశ్వతంగా చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ నిర్ణయాన్ని గ్రామగ్రామాన ప్రజలకు తెలియజేసే బాధ్యత మనదేన్నారు. అందుకు పార్టీ తరఫున కార్యాచరణ చేపడతాం," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ అర్బన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బొమ్మ తిరుపతి, మాజీ సర్పంచ్ పండుగ ప్రదీప్, నాయకులు స్వామి, ఇర్ఫాన్, సునీల్, కాసార్ల అరుణ్ కుమార్, గాలిపెల్లి బాబు, శ్యామల రమేష్, బాణాల రాజు, భారత్, అభిలాష్, అరుణ్, మద్దెల నవీన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# సీఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఈరవత్రి అనిల్

కమ్మర్ పల్లి :అమృత్ తెలంగాణ: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్ తీసుకురావడం పట్ల తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి కొండ సురేఖ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బీసీ సంఘం నాయకులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తో కలిసి రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ మర్యాదపూర్వకంగా కలిశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్ తీసుకురావడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఈరవత్రి అనిల్ మాట్లాడుతూ బీసీ బాంధవుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు. బీసీ కులగణనను 100 శాతం డిజిటలైజేషన్ చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానిదేనన్నారు. రేవంత్ రెడ్డి నువ్వు చిత్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందన్నారు.



# వెయ్యి కిలోల బెల్లం..50 కిలోల పటిక స్వాధీనం

హుస్నాబాద్ రూరల్ :అమృత్ తెలంగాణ: అక్రమంగా తరలిస్తున్న బెల్లం, పట్టిక తో పాటు బైకు స్వాధీనం చేసుకొని ముగ్గురిని హుస్నాబాద్ ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. ఆదివారం ఎక్సైజ్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సిఐ పవన్ వివరాలను తెలిపారు. అక్కన్నపేట వద్ద శనివారం రాత్రి తనిఖీ చేస్తుతుండగా బొత్తలపర్రె తండా కు చెందిన భూక్యా రమేష్ తన ద్వి చక్ర వాహనంపై 20 కిలోల బెల్లం,5 కిలోల పటిక, 2 లీటర్ల గుడుంబా తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. రమేష్ ను అదుపులోకి తీసుకొని విచారించగా అక్కన్నపేట కు చెందిన బింగి చంద్రమౌళి, బింగి శారద ల వద్ద కొన్నానని తెలపగా వారి ఇంటి వద్ద తనిఖీలు నిర్వహించినట్లు 980 కిలోల బెల్లం ,45)కిలోల పటిక స్వాధీనం చేసుకున్నామని హుస్నాబాద్ ఎక్సైజ్ సి ఐ పవన్ తెలిపారు . ఈ తనిఖీల్లో ఎస్సైలు రూప, దామోదర్ , సిబ్బంది పాల్గొన్నట్లు పేర్కొన్నారు. ప్రత్యేక ప్రతిభ చూపిన బద్దం రాజు, సతీశ్, ఎస్.రవీందర్ , విజయ్ లను సి ఐ అభినందించారు.



# మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క





దండేపల్లి:అమృత్ తెలంగాణ: మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, మహిళల ఆర్థిక అభివృద్ధి కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం మండలంలోని రెబ్బనపల్లి గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో రూ.17 కోట్లతో నిర్మించనున్న సోలార్ పవర్ ప్లాంట్, ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణం, పలు సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. అనంతరం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావులు మాట్లాడారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందని, వాటిని మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ ఆర్థికంగా ప్రోత్సహిస్తున్నామని అన్నారు. జిల్లాలు 863 స్వయం సహాయకు సంఘాలకు 80 కోట్ల వడ్డీ లేని రుణములను అందించినట్లు తెలిపారు. 17 కోట్ల 75 లక్షలు లోన్ బీమా, ప్రభుత్వ బీమా అందించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో విద్య వైద్య సదుపాయాల కొరకు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు చేస్తున్న కృషిని వారు అభినందించారు. నియోజకవర్గ అభివృద్ధికి తాము సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు, గిరిజన అభివృద్ధి శాఖ చైర్మన్ కోట్నాక తిరుపతి, ఐటీడీఏ పిఓ కుష్బూ గుప్తా, జిల్లా ఆటవిశాఖ అధికారి ఆశిష్, ఆయా శాఖల అధికారులు, మహిళా సంఘాల నాయకులు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బేల మండలం లోని అశోక్ నగర్ కాలనీలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహెూత్సవం కార్యక్రమాన్ని ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు ఎమ్మెల్యే కాలనీవాసులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. శ్రీ పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. కాలనీవాసులకు మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని కాలనీలో అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇంద్రజిత్ నవీన్ మహేష్ గణేష్ రఘుపతి కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



# మడేలేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



అమృత్ తెలంగాణ మల్లాపూర్ జూలై 13 : మండల కేంద్రానికి చెందిన రజక సంఘ సభ్యుల ఆధ్వర్యంలో తమ ఆరాధ్య దైవమైన మడేలేశ్వర స్వామికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి, మాజీ ఎంపీపీ నల్ల రాజన్న, నాయకులు బద్దం నర్సారెడ్డి, కోటగిరి నందు గౌడ్, గంగారెడ్డి, రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కాపు సంఘం ఆధ్వర్యంలో సన్మానం డాక్టర్ బండారి నరేందర్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మున్నూరు తాలూకా మున్నూరు కాపు సంఘ భవనములో ఆదిలాబాద్ రిమ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ గా ఎన్నికైన మన మున్నూరు కాపు ముద్దు బిడ్డ డాక్టర్ బండారి నరేందర్ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది.కాళ్ల విఠల్ అధ్యక్షులు కలాల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి కైపెల్లి జైపాల్ కోశాధికారి తాలూకా మున్నూరు కాపు సంఘం ఆదిలాబాద్.

# లారీని ఢీకొన్న మరోలారీ..

డిచ్ పల్లి : అమృత్ తెలంగాణ: డిచ్ పల్లి 44వ నెంబర్ జాతీయ రహదారిపై ఆదివారం ఉదయం ఆగిన లారీని, వెనుక నుంచి వచ్చిన మరోక లారీ కంటైనర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో క్లీనర్ మృతిచెందినట్లు ఎస్హెచ్ఓ మోహమ్మద్ షరీఫ్ తెలిపారు. అయన తెలిపిన వివరాల ప్రకారం.. తమిళనాడులోని చెన్నై నుంచి హర్యాణకు ద్విచక్ర వాహనాల లోడుతో వెళ్తున్న లారీ, ముందు అద్దం ఒక్కసారిగా పగలడంతో దానిని తొలగించడానికి డిచ్ పల్లి జాతీయ రహదారి మూలమలుపు వద్ద డ్రైవర్ నిలిపి ఉంచారు. ఆగిన లారీని దాని వెనుకలా హైదరాబాద్ నుంచి నాగపూర్ వైపు వెళ్తున్న కార్లలోడుతో వెళ్తున్న కంటైనర్ లారీ ఢీకొట్టింది. కంటైనర్ లారీని ఢీకొట్టి పక్కనే గల డివైడర్ను దాటి ఆటువైపు దూసెకెళ్లింది. అందులో ఉన్న క్లీనర్ లారీలో నుంచి దూకడానికి ప్రయాత్నం చేయగా.. ఆదే లారీ చక్రాల కిందపడి మృతి చెందినట్లు ఎస్ హెచ్ ఓ మోహమ్మద్ షరీఫ్ తెలిపారు. కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి మర్చురికి తరలించినట్లు ఎస్ హెచ్ ఓ తెలిపారు.




# పథకాలు ప్రజలకు వివరించాలి: టీపీసీసీ చీఫ్

భువనగిరి:అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ ఫథకాలు ప్రజలకు వివరించే విధంగా కాంగ్రెస్ కార్యాకర్తలకు, ఎన్ఎస్యూఐ కార్యాకర్తలకు దిశ నిర్ధేశన చేయాలని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్కుమార్గౌడ్ నాయకులు సూచించారు. హైద్రాబాద్ నుంచి వరంగల్కు ఓ ప్రైవేట్ కార్యాక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న క్రమంలో ఎన్ఎస్యూఐ, యూత్ కాంగ్రెస్ సమయంలో కలిసి పని చేసిన టీపీసీసీ ప్రతినిధులు పోత్నక్ ప్రమోద్కుమార్, రాచమల్ల రమేష్లు ఆయను మర్యాపుర్వకంగా కలిసారు. అనంతరం స్థానిక సంస్థలలో జిల్లాలో అవలంబిచే కార్యక్రమాలపై వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు, 42శాతం రిజర్వేషన్లు, రేషన్కార్డులు వాటిపై ప్రజలకు వివరించాలని సూచించారు. సీఎం రేవంత్రెడ్డి సభ నేపథ్యంలో పలు సూచనలు చేశారు.



## తలమడుగు మండల కేంద్రంలో నడిబొడ్డున విగ్రహాన్ని రాష్ట్ర మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి కలిసి ఆవిష్కరించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆడే గజేందర్

### జై భీమ్.. జై జై అంబేద్కర్ నినాదాలతో మారుమోగిన తలమడుగు ప్రాంతం





సమావేశంలో మాట్లాడుతున్న ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ బోథ్ నియోజకవర్గంలోని తలమడుగు మండల కేంద్రంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వర్యులు వివేక్ వెంకటస్వామి కలిసి పాల్గొన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆడే గజేందర్. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహా దాత కటిపెల్లి వసంత్ రావు గారికి ఈ సంద్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు రాష్ట్ర మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరం 'జై భీమ్, జై అంబేద్కర్' అంటు నినాదాలు చేశారు.... కులమతాలకు అతీతంగా అంబేద్కర్ అందరికీ దేవుడన్నారు. నేడు మనం ఇక్కడ ఉన్నామంటే ఆయన కృషి వల్లే అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



సమావేశం కు హాజరైన ప్రజలు

## 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనేది సీఎం రేవంత్ రెడ్డి సంకల్పం చరిత్రాత్మకం

పెద్దవూర :అమృత్ తెలంగాణ: స్థానికి ఎన్నకల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనేది సీఎం రేవంత్ రెడ్డి సంకల్పం చారిత్రాత్మకమని ఏకే పౌండేషన్ ఛైర్మన్ కాంగ్రెస్ నాయకులు కట్టే బోయిన అనిల్ కుమార్ అన్నారు. ఆదివారం హాలియా పట్టణంలో తన నివాసం లోమాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల లో బీసీ లకి 42 శాతం అమలుకు సియం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాబినేట్ ఆమోదం తెల్పి రాహుల్ గాంధీ బీసీల అభివృద్ధిన్ని ఆకాంక్షించాలని అన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో పొందుపరిచిన విద్యా, ఉద్యోగాలలో, స్థానిక సంస్థలలో బీసీ లకి 42 శాతం రిజర్వేషన్స్ అనే అంశాన్ని రేవంత్ రెడ్డి సారద్యం లోని కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్తశుద్ధి ని నిరూపించుకుందని అన్నారు. బీసీ లకి స్థానిక సంస్థ ఎన్నికల లో 42 శాతం



అమలుకు తెలంగాణ పంచాయతీ చట్టం -2018 సెక్షన్ 243 డీ(6) ఆర్డినేన్స్ ద్వారా సవరణ చేసిరిజర్వేషన్స్ అమలు చేయాలని కసరత్తు చేయడం అభినందించదగ్గ విషయమని తెలిపారు. రిజర్వేషన్స్ అమలులో కోర్టులో ఏమైనా న్యాయపరమైన సమస్యలు ఎదురైతే ఎదుర్కొనాడానికి అన్ని పార్టీలు సహకరించి బీసీల అభివృద్ధి కి సహకరించాలని కోరారు. ఈ నెల 21 నుండి జరగనున్న పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వేషన్స్ బిల్లును ఆమోదించి కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. అదే విధంగా బీసీ ల 42 శాతం రిజర్వేషన్ అంశాన్ని,09 వ షెడ్యూల్ లో చేర్చి ఆమోదించాలని డిమాండ్ చేశారు.

## వర్షాలు కురవాలని నాభి శిలకు జలాభిషేకం




వలిగొండ రూరల్ :అమృత్ తెలంగాణ: మండలంలోని వెంకటాపురంలో గ్రామంలోని కూడలిలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వర్షాలు కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని వినూత్న రీతిలో కప్పలకు పెళ్లిళ్లు, నాభి శిలకు జలాభిషేకం నిర్వహించి బతుకమ్మ ఆట ఆడారు. ఈ కార్యక్రమంలో కర్నేకంటి మారెమ్మ, కర్నేకంటి నాగమ్మ, ఏలేం లక్ష్మి, కొత్త గౌతమి, తోట సావిత్రమ్మ, కాడిగల్ల యాదమ్మ, జెట్టి సత్తమ్మ, జక్కల కళమ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.

## బోనాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి..

భువనగిరి:అమృత్ తెలంగాణ: భువనగిరి పట్టణంలో కుమ్మరి వాడలో బోనాల పండుగ ఉత్సవాలకు భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు భువనగిరి మాజీ మాజీ కౌన్సిలర్ తాడూరి బిక్షపతి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం కుమ్మర్ల పోచమ్మ తల్లి ఆలయంలో పోచమ్మ తల్లి ని దర్శించుకోనీ , మాట్లాడుతూ పోచమ్మ తల్లి ఆశీర్వాదంతో నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఉండాలని అందరికీ అంతా మంచి జరగాలని ఈ బోనాల పండుగను అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు , బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏ వి కిరణ్ కుమార్ , బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి , మాజీ కౌన్సిలర్ వెల్దుర్తి రఘునందన్, నాయకులు తాడేం రాజశేఖర్, కాలరు లక్ష్మణ్, ర్యాకల శ్రీనివాస్, అశోక్, సుభాష్, సురేష్ యాదవ్, నితీష్, సూరజ్, యాస సంతోష్, ఇండ్ల శ్రీను, సైదులు, శివకుమార్, విక్రమ్, కుమ్మరి కుల సభ్యులు కిష్టయ్య, చంద్రయ్య, బాలసతయ్య, సత్యనారాయణ, తడూరి అంజయ్య, బాలశంకర్, రాజ్ కుమార్ లు పాల్గొన్నారు.

## టాప్ చెయిర్ కోసమైతే ఇలా కష్టమే..!



అందం అభినయం ఉన్నా కూడా లక్ కలిసి రాని కొందరు హీరోయిన్స్ కెరీర్ లో వెనకబడుతుంటారు. అందం అభినయం ఉన్నా కూడా లక్ కలిసి రాని కొందరు హీరోయిన్స్ కెరీర్ లో వెనకబడుతుంటారు. కానీ అవన్నీ ఉన్నా కూడా సినిమాల సెలక్షన్ లో లేట్ చేస్తే ఆమెను కచ్చితంగా మాళవిక మోహనన్ అనాల్సిందే. సౌత్ లో ఇప్పటికే తన లుక్స్ తో ఆకట్టుకుంటున్న ఈ మలయాళ ముద్దుగుమ్మ క్రేజీ సినిమాలు చేస్తున్నా కూడా పెద్దగా అవకాశాలు రాబట్టుకోవట్లేదు. ఐతే ఛాన్సులు వస్తున్నా అమ్మడు చేయట్లేదా లేదా నిజంగానే అవకాశాలు రావట్లేదా అన్నది తెలియదు కానీ మాళవిక తన రేంజ్ పెంచుకోలేకపోతుంది. నితిన్ 'రాబిన్ హుడ్' సెన్సార్ టాక్.. ఇది మ్యాటర్! ప్రస్తుతం సౌత్ హీరోయిన్స్ కి మంచి డిమాండ్ ఏర్పడింది. ఇక్కడ ఉన్న వారినే బాలీవుడ్ లో కూడా తీసుకుంటున్నారు. ఐతే ఈ టైం లో మాళవిక మోహనన్ ఎందుకో వెనక పడింది. అందంతో పాటు అభినయం కూడా మెప్పించేలా ఉన్నా మాళవిక తన రేంజ్ సినిమాలు మాత్రం చేయలేకపోతుంది. 2019 నుంచి ఈ ఆరేళ్లలో కేవలం ఆరు సినిమాలు మాత్రమే చేసింది మాళవిక. ప్రస్తుతం అమ్మడు రెబల్ స్టార్ ప్రభాస్ తో రాజా సాబ్ సినిమా చేస్తుంది. ఈ సినిమా కోసం రెండేళ్లుగా కష్టపడుతుంది అమ్మడు. ఐతే రాజా సాబ్ ఛాన్స్ అందుకున్న తర్వాత తెలుగులో మరికొన్ని ఛాన్స్ లు వచ్చాయని టాక్. ఐతే వాటిని ఎందుకో మాళవిక చేయనని అనేసిందట. ఐతే ప్రతి హీరోయిన్ తమ కెరీర్ లో టాప్ లోకి వెళ్లాలని అనుకుంటారు. మాళవికకు ఆ ఆలోచనలు ఉన్నా.. అమ్మడి టాలెంట్ కి ఆ స్కోప్ ఉన్నా కూడా ఎందుకో బజ్ క్రియేట్ చేయలేకపోతుంది. రాజా సాబ్ తో పాటుగా మాళవిక కార్తితో సర్దార్ 2 సినిమాలో కూడా నటిస్తుంది మాళవిక. తమిళంలో వరుస సినిమాలు చేస్తూ వస్తున్న అమ్మడు తెలుగులో మాత్రం ఆఫ్టర్ రాజా సాబ్ అనే చెబుతుందట. పర్ఫెక్ట్ స్టార్ మెటీరియల్ అయిన మాళవిక ఇలా ఎందుకు చేస్తుంది అన్నది ఎవరికీ తెలియదు కానీ ఆమె ఫాలోవర్స్ మాత్రం మాళవిక స్టార్ క్రేజ్ వస్తే ఎంజాయ్ చేసేలా ఉన్నారు. తమిళ్ లో పేట, మాస్టర్, మారన్, తంగలాన్ సినిమాలు చేసిన మాళవిక అక్కడ ఒక మోస్తారు క్రేజ్ తెచ్చుకోగా రాజా సాబ్ హిట్ పడితే మాత్రం అమ్మడికి మంచి క్రేజ్ వచ్చే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు.

## డెనిమ్స్‌లో మీనాక్షి సోయగాలు ఇప్పుడు మీనాక్షి

బ్లూ డెనిమ్స్ లో గుబులు రేపే ఫోజులతో చెలరేగిపోయింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ కుర్రకారు కంటికి కునుకుపట్టనీకుండా చేస్తోంది. అందంతో కవ్విస్తుంది.. ఫ్యాషన్ సెన్స్‌తో మురిపిస్తుంది. కాంపిటీషన్ ఎంత ఉన్నా, తననే ప్రజల కళ్లు వెంబడించే సెంటరాఫ్ అట్రాక్షన్ గా నిలుస్తుంది. ఈ భామలో మల్టీ ట్యాలెంట్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఇంతకీ ఎవరీ ముద్దుగుమ్మ? అంటే.. నిస్సంకోచంగా మీనాక్షి చౌదరి గురించే ఇదంతా. ఇప్పుడు మీనాక్షి బ్లూ డెనిమ్స్ లో గుబులు రేపే ఫోజులతో చెలరేగిపోయింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ కుర్రకారు కంటికి కునుకుపట్టనీకుండా చేస్తోంది. మీనాక్షి బ్లూ అండ్ బ్లూ డెనిమ్ లుక్ లో ఎంతో సూపర్బ్ గా కనిపిస్తోందంటూ అభిమానులు ప్రశంసిస్తున్నారు. మీనాక్షి తన చేతికి బరువైన గాజులు, చెవికి కాంబినేషన్ జూకాల్ని ధరించి సంథింగ్ స్పెషల్ గా కనిపిస్తోంది. ఒకే సినిమాతో మొదలైన మెగా - కోటా ప్రయాణం వెంకీతో సంక్రాంతికి వస్తున్నాం, మహేష్‌తో గుంటూరు కారం లాంటి భారీ చిత్రాల్లో నటించిన మీనాక్షి చౌదరి, టాలీవుడ్ కోలీవుడ్ లో పలు విజయవంతమైన చిత్రాల్లో నటించింది. హిట్ ది సెకండ్ కేస్, గోట్, లక్కీ భాస్కర్ లాంటి క్రేజీ చిత్రాల్లోను మీనాక్షి నటించింది. ఈ భామ నాగచైతన్య సరసన ఓ చిత్రంలో నటిస్తోంది. అలాగే అనగనగా ఒక రోజు అనే చిత్రంలోను నటిస్తోంది. ఈ రోజుల్లో ఇండస్ట్రీలో నెగ్గుకు రావాలంటే, యూనిక్ నెస్ తో దూసుకురావాలని చెప్పే మీనాక్షి తనదైన



యూనిక్ నెస్ తో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

## ఇక్కడ రిజెక్ట్ చేశారని ఆగిపోలేదు..

బాలీవుడ్ లో ఉన్న టాలెంటెడ్ హీరోయిన్లలో విద్యా బాలన్ కూడా ఒకరు. బాలీవుడ్ లో ఉన్న టాలెంటెడ్ హీరోయిన్లలో విద్యా బాలన్ కూడా ఒకరు. ఆమె రీసెంట్ లో ఓ ఇంటర్వ్యూలో పాల్గొని కెరీర్ స్టార్టింగ్ లో సౌత్ సినీ ఇండస్ట్రీలో తాను ఎదుర్కొన్న పరిస్థితులను వివరించిన సంగతి తెలిసిందే. మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ తో తాను చేయాల్సిన చక్రం సినిమా పర్మినెంట్ గా ఆగిపోవడంతో అందరూ తనను అపశకునంగా భావించారని ఆమె తెలిపారు. దాని వల్ల రాత్రికి రాత్రే ఆమె తొమ్మిది సినిమాలను ఎలా కోల్పోయారో కూడా ఆ ఇంటర్వ్యూలో చెప్పారు. అలా తనపై అన్యాయంగా అపశకునం అని వేసిన ముద్ర తనకు తీవ్ర గాయాన్ని మిగిల్చిందని, కానీ ఎలాగైనా సినిమాలు చేసి సక్సెస్ అవాలనే దృఢ సంకల్పం వల్ల తాను ఇవాళ ఈ స్థాయిలో ఉన్నట్టు ఆమె తెలిపారు. ఆ దృఢ సంకల్పమే తనను ఇండియన్ సినిమాలో ఓ గొప్ప రూట్ ను ఏర్పరచుకోవడానికి ఉపయోగపడిందని ఆమె వెల్లడించారు. మొదటిగా విద్యా బాలన్ తన యాక్టింగ్ కెరీర్ ను సౌత్ లో మొదలుపెట్టారు. అప్పటివరకు తమిళ, మలయాళ సినిమాల్లో నటించిన విద్యా బాలన్ సైన్ చేసిన చక్రం సినిమా అనుకోకుండా ఆగిపోవడంతో సౌత్ ఇండస్ట్రీ ఆ నిందను ఆమెపై వేసి నిందించడంతో క్రమంగా విద్యాకు సౌత్ లో అవకాశాలు రావడం తగ్గిపోయాయి. విద్యాకు టాలెంట్ ఉన్నప్పటికీ ఆమె ప్రాజెక్టులోకి వస్తే ఆ దురదృష్టం తమకెక్కడ వస్తుందోననే భయంతో ఫిల్మ్ మేకర్స్



ఆమెను తీసుకోవడానికి వెనుకడుగేశారు. విద్యా బాలన్ వెనుకడుగేయలేదు. ఆ ఎదురుదెబ్బను తట్టుకుని తన ఫోకస్ ను బాలీవుడ్ వైపు మళ్లించారు. 2005లో పరిణీత అనే సినిమాతో బాలవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన విద్యా బాలన్, ఆ సినిమాతో ఎన్నో గొప్ప ప్రశంసలు అందుకున్నారు. దాని తర్వాత కహానీ, తుమ్హారీ సులు, శకుంతలా దేవి లాంటి సినిమాల్లో ఎంతో పవర్‌ఫుర్ నటనతో నటిగా తనదైన గుర్తింపు తెచ్చుకున్నారు. సౌత్ ఇండస్ట్రీ మొత్తం తనకు నో చెప్పినా బాలీవుడ్ కు వెళ్లి నటిగా తానేంటే ప్రూవ్ చేసుకుని టాలెంట్, హార్డ్ వర్క్ ఉంటే ఎప్పటికైనా కెరీర్ లో రాణిస్తారని తెలిపారు.




## హీరామండి బ్యూటీ స్టన్నింగ్ లుక్



వైరల్ బుల్లితెర నుంచి వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ ఇటీవల ఛాలెంజింగ్ పాత్రల్లో అవకాశాలు అందుకుంటోంది. సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కించిన 'హీరామండి' వెబ్ సిరీస్‌తో సంజీదా షేక్ పేరు మార్మోగింది. ఈ బ్యూటీ అద్భుతమైన అభినయం, హావభావాల గురించి యువతరంలో చర్చ సాగింది. వేశ్య పాత్రలో సంజీదా అభినయానికి వందశాతం మార్కులు వేసారు. బుల్లితెర నుంచి వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ ఇటీవల ఛాలెంజింగ్ పాత్రల్లో అవకాశాలు అందుకుంటోంది. ఇంతకుముందు హృతిక్ లోను ఈ భామ నటించింది. త్రైష్ (2020), కాళీ ఖుహీ (2020) లాంటి చిత్రాల్లోను నటించింది. ఇది మ్యాటర్! మరోవైపు సంజీదా వరుస ఫోటోషూట్లు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. ప్రఖ్యాత ఫ్యాబ్ లుక్ మ్యాగజైన్ కవర్ పేజీపై తాజాగా ఈ బ్యూటీ అదిరిపోయే ఫోజులిచ్చింది. సంజీదా బోల్డ్ గా తన అందాలను ఎలివేట్ చేసింది. పర్పుల్ కలర్ డిజైనర్ ఫ్రాక్ ని ధరించిన సంజీదా.. కిల్లర్ లుక్‌తో కట్టి పడేస్తోంది. ఈ గౌన్ థై స్లిట్ ఎలివేషన్ తన ఆకర్షణను పెంచింది. ఇక తన మెడలో ఉన్న ఆ డిజైనర్ చైన్ అంతే ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ ని ఇంటర్నెట్ లో జోరుగా వైరల్ చేస్తున్నారు. శిష్యుడిని గురూజీ అంత భయపెట్టేస్తే ఎలా! 2024లో హీరామండితో గుర్తింపు పొందాక, 2025లో తన కెరీర్‌ను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలనే ఉత్సాహంతో కనిపిస్తోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com